యలమంచిలి శివాజీ

# సహారం వచ్చిపోయింది

ఆరోజు మాఘ పూర్ణిమ.

అప్పటికి సరళకు ఇరవై రెండు వసంతాలు నిండాయ్.

ఆరోజు సరళ అన్యమనస్కంగా ఏదో ఆలోచిస్తోంది.

ఇంతలో "అమ్మా సరళా! ఈరోజు చాలా మంచి రోజమ్మా! అదీకాక, ఈరోజు పెళ్ళివారొస్తున్నారమ్మా. వేగం తయారుకా" అని జారీచేసిన తల్లి ఆజ్ఞకు "ఇప్పుడెప్పుడే ఏం తొందరమ్మా. ఇంకా కావలసినంత టైముంది" అని ధీమాగా సమాధానమిచ్చింది.

"అదేంటమ్మా. మరి వారొచ్చే సమయం సమీపిస్తోంది అలా అంటావేమిటమ్మా" అని బదులుగా తల్లి ప్రశ్నించింది.

బి.ఏ. ప్యాసయి సంగీతం కూడా నేర్చుకున్న సరళ ఎప్పుడూ నిర్లిప్తంగా ఉండేది.

తల్లి కామాక్షమ్మకు తెలుసుకూతురు సరళ మనస్తత్వం.

ఎన్నోమార్లు ఈ పెళ్ళి చూపుల విషయంలో సరళ పెదవి విరిచింది.

కారణం ఎప్పుడూ పెళ్ళిచూపుల తంతు జరగడం....

కట్నకానుకలు మాట్లాడుకోడం వాళ్ళడిగినంత సరళ తల్లిదండ్రులివ్వలేక, వీరిస్తామన్నది వారు పుచ్చుకోక వచ్చిన సంబంధాలన్నీ తిరిగిపొయ్యాయి.

ఇక-నాకు మీరు పెళ్ళి చేయలేరమ్మా.

నాకు మీరు పెళ్ళి చేయలేరంటే ఆ తప్పు మీది కాదు.

నాకు పెళ్ళి చేయలేని మీ పరిస్థితిది.

ఉన్న పదెకరాలు తెగనమ్మి ఏదో అక్కల పెళ్ళిళ్ళు జరిపించారు. వారి మానాన వారేదో బ్రతుకుతున్నారు. కాని, ఇక నా పెళ్ళి జరగడం అంటే అదో పెద్దసమస్య. చేతిలో చిల్లిగవ్వ కూడ లేని సమయంలో నా పెళ్ళేం చేస్తారు? మీరు ఎలా జీవిస్తారు?

అందుచేత నా పెళ్ళి ఇక ఈ జన్మకు జరగదమ్మా!

పెళ్ళి సంబంధాలు రావటం. ఆ వచ్చిన వరులముందు కూర్చుని వరుల తరపు పెద్దలు జరిపిన వరకట్నపు యజ్ఞంలో నన్నొక సమిధను చేయకండమ్మా నన్నొక సమిధను చేయకండి! అని ఎన్నోమార్లు సరళ అన్న మాటలు విని కామాక్షమ్మ తన కూతురు సరళకు పెళ్ళి కాలేదన్న చింత ఒకప్రక్క ఉన్నా తనకూతురు ఇంత చక్కగా కళ్ళకు కట్టినట్లు మాట్లాడుతున్న వరకట్న సమస్య గురించి వరుల తల్లిదండ్రులాడుతున్న వరకట్ననాటకం గురించి యోచించి నేడు వరకట్నం ఎంత ప్రబలమైనదో ఊహించుకునేది కామాక్షమ్మ.

తన కూతురుకు పెళ్ళి కాకపోయినా చదువుకున్నందుకు సరళ తను అనుకోని ఓ నూతన పంథాననుసరిస్తోంది తన అభ్యుదయ భావాలతో అని అనుకుని ఊరుకునేది ఎప్పటికప్పుడు.

మళ్ళీ మామూలుగా వచ్చిన సంబంధాలలో సరళను ఓ వధువుగా కూర్చోబెట్టడం మామూలుగా జరిగేది.

ఇలా ఎన్నో సంబంధాలు వస్తూ, పోతుండేవి.

సరళ తల్లిదండ్రులిస్తామన్న కట్నం నచ్చక కొన్ని. సరళను చూసి నచ్చుకోలేక కొన్ని. ఇలా ఎన్నో సంబంధాలు పోవటంతో, సరళకు పెళ్ళి సంబంధం పేరిట వచ్చిన పెద్దలు వధువును చూచి యక్షప్రశ్నలు వేసి, విసిగించే వరుల పెద్దలను దుమ్మెత్తి పోయాలన్నంత క్రోధం మనసులో నిండి, ఎప్పుడేనా! తల్లి. అమ్మా పెళ్ళివారొస్తున్నారంటే చాలు-సరళకు సంబరపాటు లేక ఏ భావమూ లేక నిర్లిప్తంగా ఉండేది.

ఇలాంటి ఈ సరళ ప్రవర్తనకు తల్లి కామాక్షమ్మ సరళను చూసి బాధపడేది కాను మరి. సహజమే-?

ఎదిగిన పిల్ల ఇంట్లో తల్లిదండ్రులకు భారం కాక ఏమౌతుంది?

అందునా వచ్చిన సంబంధాలు కట్నకానుకల విషయంలో, బతకలేక బడిపంతులుగా బ్రతికిన బడిపంతులు పరంధామయ్య ఇలు గడవడమే సమస్యగా నున్నపుడు మొదటిద్దరి కూతుళ్ళ పెళ్ళికే పదెకరాల భూమితెగనమ్మిన పరంధామయ్య, మరిక సరళ పెళ్ళేం చేయగలడు? పరంధామయ్య కామాక్షమ్మ (ముసలి దంపతులు) ఎలా జీవించగలరు?

సరళ పెళ్ళి అనేసరికి సరళ చూపించే నిర్లిప్తతాభావం ఆ ముసలి దంపతుల గుండెలో మానని గాయాన్ని రేపింది. అనుక్షణం సరళ పెళ్ళి విషయమే యోచించి మానసికంగా బాధపడుతున్నారు. ఐనా వరాన్వేషణలో వారి ప్రయత్నం మానలేదు.

చివరకు "ఈ సారికి.... ఈ సంబంధం ఖాయం ఔతుందమ్మా. సరళా! తప్పదు. ఈ సంబంధం....నాతో చదువుకున్న నా బాల్య మిత్రుడు తీసుకువస్తూన్న సంబంధం. వాడు ఈ సంబంధంలో మధ్యవర్తిగా వ్యవహరిస్తాడు.

కుర్రవాడు బ్యాంకులో ఉద్యోగం అరొం

**సరళకు డబ్బే పంపగలడా? ఇకపోతే రిటైరై శేషజీవితం కొనసాగిస్తూన్న పరంధామయ్య, కామాక్షమ్మలు వచ్చే వందరూపాయల పెన్షన్‌తో ఏ విధంగా జీవించగలరు? రిటైరైనప్పుడు వచ్చిన కాస్తసొమ్ముతో అంతకుముందు చేసిన వేవో అప్పులు తీర్చుకొని తృప్తిపడ్డాడు.**



## పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములు గల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపువర్ణం మరియు గులాబీరంగుల జపమాలలు. శిలాజిత్తు, గోరోజనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్లు లభించును. కోరినవారికి ధరలపట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి

**Shree Jagdamba Bhawan (A.M.) Sonepat-131 001.**



నూతన యవ్వనం పొందండి! సంతానవంతులు కండి! చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి!



హస్తప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు.

ప్రతి ఆదివారము భీమవరం పుణ్యభూలాడ్జి నందు ఉ. 9 నుండి సా. 6-30 వరకు క్యాంపు కలదు.

**డా॥ డి. మార్కండేయులు ఆయుర్వేద భిషక్**

సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు

పామర్రురోడ్, గుడివాడ 521301 ఫోన్ 5225.540


దగ్గ పైచిలుకు అందుతుంది. ఆ తర్వాత అబ్బాయి అందగాడు, నీకు అన్ని విధాలా సరిపోతాడు అబ్బాయి మితభాషి, సలక్షణమైన కుర్రవాడు" అని చెప్పిన పరంధామయ్య, కామాక్షమ్మల మాటలు విన్న సరళ పెండ్లిచూపుల సందడిలో వధువుగా వరుని ముందు కూర్చోవటానికి ఒప్పింది కాదు.


వధూవరుల పక్షం మాటలయ్యాయి.

కట్నకానుకల విషయం ప్రస్తావించారు.

పెళ్ళి నిశ్చయ తాంబూలాలు పుచ్చుకున్నారు

ఒక నెలరోజుల్లో పరంధామయ్య తనుంటున్న విశాలమైన పెంకుటింటిపై ఒక ఆరువేలు అప్పుతెచ్చి కూతురు సరళ పెళ్లి ఘనంగా జరిపించి సరళను అత్తవారింటికి అంపకం పెట్టాడు.

అంపకం పెట్టినపుడు, అలనాడు కణ్వుడు శకుంతలను అత్తవారింటికి పంపేటప్పుడు ఎంత పెంచిన మమకారంతో దుఃఖించాడో అంతకు వెయ్యిరెట్లు దుఃఖించాడు. నా పిల్లకు ఏ లోటూ లేకుండా మీ పిల్లల్లో తననూ ఓ పిల్లమాదిరిగా చూసుకోమని పరంధామయ్య— సరళ అత్త మామల చేతిలో పెట్టాడు— సరళను పరంధామయ్య ఫర్వాలేదు. అబ్బాయి బుద్ధిమంతుడు అనుకున్నాడు. సరళ కూడా అత్తింట్లో అడుగు పెటిన కొన్నాళ్ళవరకూ ఫర్వాలేదనుకుంది భర్త ఆదరణ, అత్తమామ ఆడబిడల



## గోల్డన్ జర్దా

స్వచ్ఛమైన, మంచి సువాసన గల పొగాకుతో ఆరోగ్యప్రదంగా మిశ్రమం చేసి తయారుచేయబడినది

నిర్మాత : శ్రీ బాలాజి ప్రాడక్ట్స్

జనరల్ బజార్ సికింద్రాబాదు-3 ఫోను ఆఫీసు : 76400 ఫాక్టరీ : 74975




## వైరు

రమణారావు అయిదేళ్ళ బాబుని సర్కస్‌కి తీసుకెళ్ళాడు.

"చూశావా ఆ అమ్మాయి సన్నని వైరుమీద ఎలా నడుస్తోందో" అన్నాడు.

"ఓస్ వైరుందా, నేనింకా ఆ అమ్మాయి గాలిలో నడుస్తోందేమో అనుకున్నాను" అన్నాడు బాబు నిరాశగా

—కె. గోపాలకృష్ణ గుప్త (ఆత్మకూరు)

ఆప్యాయత చూసి మురిసిపోయింది. కాని, వారు చూపించే ఆ ఆదరణ అంతా బూటకమని, కేవలం వారు సరళ తెచ్చే డబ్బునే ఆదరిస్తున్నారని, వారు సరళపట్ల (నటించే) ప్రేమానురాగాలు అంతా బూటకమని ఈ మధ్య మీ నాన్న యిస్తానన్న మిగతా రెండు వేలూ ఎప్పుడు తెస్తావని రాచిరంపాన పెడుతున్న ఉదంతంవల్ల సరళ గ్రహించింది. వారెంత కపట మనస్కులో— చీటికీ మాటికీ చీత్కారింపులూ, దెప్పిపొడుపులూ ఎక్కువైపోయ్యాయ్ సరళకు—

దాంతో- సరళ.... తన భర్త విషయంలో తనుకట్టుకున్న వూహాసౌధాలు కూలిపోయాయి.

అత్తమామలూ ఆడబిడతే సహా తనుకూడా కట్నంకోసం— ఎన్నో విధాల బాధిస్తూ ఎన్నో మాటలంటూ వారి ననుసరించడం మొదలు పెటాడు రవి -

కాని- సరళ సన్నిత హృదయం ఎంత బాధపడుతుందో— అని గ్రహించలేకపోయాడు భర్త రవి—

శోభనం రాత్రి— సరళనుచూచి— దివినుంచి భువికేగిన దేవకన్యలా ఎంత అందంగా ఉన్నావ్? సరళా? నిన్ను పొందటం వంకుల జుట్టుతో, కొనదేలిన ముక్కుతో, పాలమీగడ లాంటి శరీరఛాయతో, ఆకుపచ్చని చీరె మ్యాచింగ్ బ్లవుజ్‌తో మెరిసిపోయే సరళ అందానికి పరవశుడైన రవి, నిజంగా నా అదృష్టం అని అనుకుంటాను అన్న రవి. ఇప్పుడిలా మారిపోయాడంటే కేవలం—

డబ్బు!.... డబ్బు!....



## అయితే !

"నేనే ప్రధానమంత్రినయితే" అన్న అంశం మీద వ్యాసం రాయమన్నారు మాస్టారు.

"ఏం గోపీ! దిక్కులు చూస్తున్నావు?" అడిగారు గోపీని.

"ఏంలేదండి నా సెక్రెటరీ కోసం ఎదురుచూస్తున్నా" అన్నాడు గోపీ.

—ఎస్. సుధాకరరావు (సికింద్రాబాద్)

---

డబ్బు కోసం మారిపోయేడు—

డబ్బుకోసం తనవాళ్ళను తల్లి, తండ్రి, చెల్లిని కాదని, తన ప్రాణసఖియైన సరళను త్రోసిరాజంటున్నాడు—

కారణం— డబ్బు ....

కట్నం పేరిట— మగువల మనసు గ్రహించని రవిలాంటి మగవారి యమబాధలకు మున్నీతి మనస్కులైన సరళలు ఎంతరో తమ జీవితాలు బలిపెట్టవలసిందేనా?....

ప్రాణత్యాగం చెయ్యవలసిందేనా?....

సరళ— ఈ మధ్య గది తాగివచ్చి పెడుతున్న యమబాధలు చూచి సహించలేకపోయింది— అదీకాక ఎప్పుడూ ఒంటిమీద ఒక దెబ్బకొట్టని రవి, సరళ ఒంటిమీద చెయ్యి కూడా చేసుకుంటున్నాడు.

దాంతో భర్తపట్ల మునుపున్న అనురాగం సన్నగిల్లి ఆమె అణువణువున ప్రత్యణువున ఆగ్రహం చోటుచేసుకుంది. ఆమెలో అంతకంతకూ సహనం సన్నగిల్లింది.

ఇదేవిషయం తల్లితండ్రులకు కట్నం సొమ్ముకోసం ఎన్నోమార్లు ఉత్తరాలు వ్రాసింది.

కాని పరంధామయ్య కొంచెం ఓపిక వహించమని చెప్పమ్మా! కొద్దిరోజుల్లో మిగతా కట్నంసొమ్ము తెచ్చి అల్లుడిచేతిలో పోస్తానని ఉత్తరం వ్రాశాడు.

కాని లాభంలేకపోయింది.

నానాటికీ తండ్రి కట్నంసొమ్ము తేవడం కనిపించడంలేదు.

పరంధామయ్య మిగతా కట్నం ఏవిధంగా ఇవ్వగలడు?


ఆంధ్రభూమి
సచిత్రవారపత్రిక

జన్మదిన ప్రత్యేక సంచిక

కొన్ని ఆకర్షణలు

* కథల పోటీ బహుమతి కథలు
* 'డుండర్ కుంపెన్'
  జయదేవ్, ఎల్యూనారాయ జావ్ల కార్టూన్ సీరియల్ ప్రారంభం




* 'అహా నా పెళ్ళంటా'
  సత్యమూర్తి కార్టూన్ కథ
* పాపం పాపనాశనం
  శంకు కార్టూన్ కథ
* కార్టూనిస్టుల మహాసభ
  సాయి కృష్ణప్రసాద్
* 'నేనూ-చిట్టి'
  -మల్లిక్ ఫోటో చిటికథ
* ఉత్తరాయణం
  -బొవిగల ముకుందరావు
* పెళ్ళిచూపులు
  ఎవిఎమ్
* నవ్వకురా చెడేవు
  -జయబాబు రాజకీయ బేతాళ కథ

ఇంకా ఎన్నో కార్టూన్ కథలు విశేషాలు

ఎక్కువ పేజీలు　　వెల రు 2-50

ఇంటిపై మొదటతెచ్చిన అప్పుతీర్చడమెలా ఈనెలా పడ్డీలే కట్టగలరా?

సరళకు డబ్బే పంపగలడా? ఇకపోతే రిటైరై శేషజీవితం కొనసాగిస్తున్న వరంధామయ్య, కామాక్షమ్మలు వచ్చేసందర్భాపాయ పెన్షన్‌తో ఏవిధంగా జీవించగ రు; రిటైరై నప్పుడువచ్చిన కాస్తసొమ్ముతో అంతకు ముందుచేసిన వేవో అప్పులు తీర్చుకొని తృప్తి పడ్డాడు. కాని ఇప్పుడు సరళ కట్నం సొమ్ము ఇస్తానన్న ఆరువేలకు రెండువేలు తర్వాత ఇస్తానన్న వరంధామయ్య ఇప్పుడివ్వలేకపోవడంలో అటు సరళ అత్తమామ ఆడబిడల ఆగడాలెక్కువైపొయ్యాయి.

అంతకంతకూ సరళలో సహనభావం సన్నగిల్లడం మొదలుపెట్టింది. వారు మాటాడే మాటలు సరళ మనసును రంపపుకోత కోసేవిగా వుండేవి.

ఏవిధంగానైనా వారు కట్నంకోసం—

"ఏమే......మీనాన్న ఇస్తానన్న మిగతా రెండువేలూ ఇచ్చేట్టు లేదు. మీలాంటి మునష్టపు సంబంధంచేసుకోవడం మాది తప్పు. ఏదో మీనాన్న నీకట్నం ఇచ్చెయ్యగలడను కున్నాంకాని ఇలా మిగతా కట్నంసొమ్ము ఇవ్వకుండా తాత్సారంచేస్తాడని అనుకోలేక పోయాం. కట్నంసొమ్ము నువ్వెళ్ళి పట్టాక పొయ్యావంటే నీకు అబ్బాయి రవి విడాకులు ఇవ్వడం తథ్యం" అంటూ సంస్కారులని పించుకున్న అత్తమామలు. ఆడబిడ్డ ఎగురువు పెట్టడం మామూలైపోయింది సరళ నిత్య జీవితంలో.

ఆవిధంగా నానావిధాలా దుయ్యబడుతున్న అత్తమామల ప్రవర్తనను సరళ సహించలేకపోయింది.

అత్తమామల ఆగడాలు సహించలేని సరళ. తన జీవితం గురించి ఎంతో కుమిలిపోయేది.

మానసికంగా ఎంతో కృంగిపోయేది.

నరకం అంటే ఎలా వుంటుందోనని నవలల్లో, కథల్లో చదివిన సరళకు నరకం అంటే ఇదేగామోసునని అనిపించేది.

ఆ నరకంలోని యమబాధలు తనకి తప్పవని, యమకింకరులైన అత్తమామలు, ఆడబిడ్డ తనను సూటిపోటీ మాటలతో చిత్రవధ చెయ్యక తప్పదు వారి ఈటెల్లాంటి మాటలతో తన సున్నితపు గుండెను ముక్కలు చెయ్యక తప్పరని ఊహించని సరళ ఒకనాడు సహించింది. మరునాడు సహించింది. ఒక దినం, ఒక నెల ఒక సంవత్సరం. అంతులేని వేదనను మనసున భరించి మానసికంగా కృంగిపోయి చిక్కిశల్యమైన సరళ. ఇక ఈ నరకం తప్పడం, తప్పించుకోడం మేలు తలిదండ్రుల నాశ్రయించేకంటే తాళికట్టిన భర్త ఆదరణే లేన



భాష

"మాస్టారూ మాతృభాషఅనిఅంటారు కదా పితృభాష అని అనరేం?" అడిగాడు రాము

"మాట్లాడే అవకాశం తండ్రికి సామాన్యంగా రాకదుగనక" చెప్పారుమాస్టారు

—కె శీను (విజయవాడ)


చదవండి

ఆంధ్రభూమి

సినిమా పత్రిక

నటనలో శిఖరాగ్రాలను అధిగమించి
తారస్థాయినందుకుని
జీవితంలో మనిషినుంచి
మనిషిగా ఎదిగిన
అక్కినేని అంతరంగ మధనం

మనిషిలో మనీషి
డాక్టర్ అక్కినేని

సచిత్ర జీవితం
ఆంధ్రభూమి సినిమా పత్రికలో
ప్రముఖ రచయిత్రి
డాక్టర్ కె. వి. కృష్ణకుమారి కలం నుంచి
త్వరలోనే సీరియల్‌గా
వస్తోంది !



మోసం

"నిన్ను పెళ్ళాడి మోసపోయాను" అంది లత మధుతో కోపంగా.

"ఇంకా నయం; నాధ పెళ్ళాడకుండానే మోసపోయింది" చెప్పాడు మధు

-పి. ఎల్. వర్చస్వి (హైదరాబాద్)

పుడు మెట్టినింటి ఆగడాలు భరించలేక పుట్టింటి పోక, పుట్టింటికి పోవాలన్నా మనసురాక పుట్టింటికి పోవాలని మనసున్నా, పుట్టింటిలో పరంధామయ్య కామాక్షమ్మలు తమ ముగ్గురు ఆడపిల్లల్ని కన్ననేరానికి బతకలేక బడిపంతులు బతుకుతున్న తండ్రికష్టం చూసి, పుట్టింటి వారిని అడగలేక అడిగి వారిని బాధ పెట్టలేక ఈ లోకంనుంచే నిష్క్రమించాలనుకుంది. సున్నితహృదయురాలైన సరళ. పాపం పిచ్చిది చచ్చిపోయింది. ఎండ్రిన్ తాగి. ఏం చేస్తుంది పాపం సరళ అంతకంటే.

భర్త ఆదరణకు నోచుకోని సరళ అత్తమామ, ఆడబిడ్డల ఆగడాలు తన జన్మకుతన్న వసుకున్న సరళ భర్తతోటిదే లోకమనుకున్న సరళ భర్తను విడిచిపోక, విడిచిపోలేక భర్తను విడిచి మెట్టినింటి గుట్టురట్టు చేయక ఆడపిల్లలైన ఆ ముగ్గుర్ని కన్ననేరానికి పరంధామయ్య. కామాక్షమ్మలు అనుభవిస్తున్న వేదన భరించలేక కట్నంసొమ్ము పుట్టింటికి పోయి అడగలేక, అడిగితే లేక ఈ లోకం నుంచే నిష్క్రమించింది సరళ.

అంతకంటె సరళ ఏం చేస్తుంది?

ఆమెలో సహనం చచ్చిపోయాక—

ఆమె చచ్చిపోక- ఏంచేస్తుంది?—

అందుకే–సరళ–చచ్చిపోయింది—

కాదు-కాదు-సహనం-చచ్చిపోయింది—

సరళలో ఈ మనసులేని యువతరాన్ని ప్రతిఘటించి సాధించాలన్న సహనం చచ్చిపోయింది—

పరిస్థితుల నెదిర్చి బ్రతకాలన్న సహనం చచ్చిపోయింది—

పరిస్థితుల నెదిర్చి బ్రతకాలంటే ఎందరో సరళలు జన్మించాలి మళ్ళీ—

అందుకే—

కట్నం పేరిట వరాన్వేషకులు సాగిస్తూనే వరకట్నపు యజ్ఞంలో సరళ సమిధయై చచ్చిపోయింది—

*

